క్లుప్తంగా

డంపింగ్‌యార్డు పరిశీలన



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ డంపింగ్‌యార్డును చైర్‌పర్సన్ జ్యోతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న సమస్యలను తెలుసుకున్న వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక పద్ధతిగా చేస్తే బాగుంటుందని సూచించారు. ఆమె వెంట ఇంజనీరింగ్ అధికారులున్నారు.

పరామర్శ

జగిత్యాల మున్సిపల్ కార్మికుడు పోచయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి హైదర్‌పల్లిలోని వారి నివాసం వద్ద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పోచయ్య మరణం ఎంతో బాధకరంగా ఉందని పేర్కొన్నారు. ఆమె వెంట కౌన్సిలర్ వొద్ది శ్రీలత, రాంమోహన్, కమిషనర్ సమ్మయ్య ఉన్నారు.

ముగిసిన సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం



శిక్షణ పూర్తి చేసుకున్న బాలికల జట్టు

జగిత్యాలజోన్: జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో వారం రోజులుగా బాల బాలికలకు నిర్వహించిన సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ శిక్షణ పొందిన జట్టు సెప్టెంబర్ 21–23 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయిలో పాల్గొంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, సెక్రటరీ వెంకటేశ్, కరస్పాండెంట్ గంగారెడ్డి, ప్రిన్సిపాల్ పూర్ణ చందర్,పీఈటీ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సేవలు వెలకట్టలేనివి



నివాళి అర్పిస్తున్న సాహితీవేత్తలు

జగిత్యాల: జగిత్యాల ప్రముఖ వేద పండితులు పార్థసారధి విజ్జు ఆధ్యాత్మిక సేవలు వెలకట్టలేనివని కళాశాల అధినేత గుండేటి రాజు అన్నారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంతో ఆధ్యాత్మిక సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు టీవీ.సూర్యం, సురేందర్, వేణుమాదవరావు, శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



వినతి పత్రం ఇస్తున్న సాయిశ్వరి

కోరుట్ల: రాష్ట్రంలో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి శుక్రవారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2 లక్షలు, ఆయాలకు రూ.1 లక్ష ఇస్తామని చెప్పినా ప్రభుత్వం ఎలాంటి జీవో లేకుండా టీచర్లకు రూ.1 లక్ష, ఆయాలకు రూ.50 వేలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించి సీఎంకు వివరిస్తానని హామీ ఇచ్చినట్టు సాయిశ్వరి పేర్కొన్నారు.

బాధ్యతల స్వీకరణ

వెల్గటూర్ : మండలంలోని కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా గుజ్జుల కృష్ణప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కట్ల శ్రీనివాస్ మందమర్రికి బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో కృష్ణప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు నూతన ప్రిన్సిపాల్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, పాఠశాల పేరు నిలపాలని ఆకాంక్షించారు.

డిగ్రీ కళాశాలలో ‘స్వచ్ఛ తా హీ సేవా’



కోరుట్ల డిగ్రీ కళాశాలలో శ్రమదానం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కోరుట్ల రూరల్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రమదానం చేసి కళాశాల ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ముత్యం రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నడికట్ల సాందీప్, ప్రోగాం ఆఫీసర్ రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మపురి: పట్టణంలో శుక్రవారం స్వచ్ఛతా సేవాహి కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో స్థానిక చింతామణి చెరువు వద్ద స్వచ్ఛతా హీ సేవా– స్వచ్ఛతా శ్రమ దానం చేపట్టారు. చెరువు కట్ట చుట్టు చెత్తా చెదారం, ముళ్ల కంచెలను తొలగించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామన్న, ఇంచార్జి కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ పర్యావరణ ఇంజనీర్ మహేశ్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

జగిత్యాల: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఎస్కేఎన్ఆర్ ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. శుక్రవారం ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



పెగడపల్లి: మండల కేంద్రంలోని ఎగ్గలకుంట ప్రాంతంలో మూల మలుపు ప్రమాదకరంగా ఉంది. మూల మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించక తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ గతంలో ఓ యువకుడిని లారీ డీ కొట్టి మృతి చెందాడు. వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలు గురయిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు ప్రమాద స్థలాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఈఈ. సెల్ నం: 9440818090

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

టెక్నాలజీకి అనుగుణంగా విజ్ఞాన మేళాలు



ఆర్డీవోను సన్మానిస్తున్న ప్రతినిధులు

కోరుట్ల: నేటి పోటీ ప్రపంచంలో పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నిర్వహిస్తున్న విజ్ఞాన మేళాలు విద్యార్థులకు ఎంతో దోహదపడుతాయని ఆర్డీవో నక్క శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహిస్తున్న గణిత,విజ్ఞాన మేళా కార్యక్రమం ముగింపు సమావేశంలో శుక్రవారం ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇలాంటి పాఠశాలల్లో చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ విద్యార్థులను తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కరీంనగర్ సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన విద్యార్థులు గణిత, విజ్ఞాన మేళాలో పాల్గొని ప్రదర్శనలు ఇచ్చి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, పాఠశాల అధ్యక్షుడు రవికిరణ్, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల: పట్టణంలో 38 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడ పిల్ల పెళ్లిల్లకు ఎంతో మేలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ విడుదల చేయాలి

మల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సీపీఎస్ స్కీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు పబ్బ అనిల్, జిల్లా కార్యదర్శి మోగులూరి నరేష్, మండల అధ్యక్షుడు బబ్బురి రాజేందర్, నాయకులు శామకుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన వినియోగించుకోవాలి

మెట్‌పల్లి: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ యాదగిరి సూచించారు. పట్టణంలోని రామాలయం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం పథకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పథకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించి అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణా పూర్తి చేసుకున్న పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఉపేంద్రరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంల సంఘం అడ్‌హక్ కమిటీ నియామకం



లక్ష్మి

ధర్మపురి : ప్రభుత్వ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అడహక్ కమిటీ అసోసియేట్ అధ్యక్షురాలుగా కొమిరినేని లక్ష్మిని, కార్యదర్శిగా కనక తార నియమించినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలకులు శ్రావణ్ రెడ్డి, నూతి మల్లన్న తెలిపారు. అధ్యక్షురాలు లక్ష్మి మండలంలోని నక్కలపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా, కార్యదర్శి కనక తార స్థానిక న్యూ హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారని తెలిపారు. వీరి నియామకం పట్ల పలవురు హర్షం వ్యక్తం చేశారు.

మెట్‌పల్లి కెమెరా క్లబ్ నూతన కార్యవర్గం..

మెట్‌పల్లి: మెట్‌పల్లి కెమెరా క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. అధ్యక్షుడిగా రాజారాపు గంగరాజం, ఉపాధ్యక్షుడిగా అల్లె మనోజ్, ప్రధాన కార్యదర్శిగా పెరంబూదరి శ్రీధర్, కోశాధికారిగా చిలువేరి మహేశ్ ఎన్నికై నట్లు ఎన్నికల అధికారులు పోతు సంతోష్, ముదాం శ్రీనివాస్ తెలిపారు.

దేశంలోనే నమ్మకమైన సంస్థ ఎల్ఐసీ

కరీంనగర్: దేశంలోనే నమ్మకమైన సంస్థగా ఎల్ఐసీ నిలిచిందని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ తెలిపారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎల్ఐసీ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 30 తేదీలోపు ఎల్ఐసీ పాలసీలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు

నిత్యావసర వస్తువులు పంపిణీ

కథలాపూర్:మండలంలోని దుంపేటలో శివసేన యూత్ సభ్యులు నిరుపేదలకు నిత్యావసర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామంలోని ఆరు పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడేలా నిత్యావసర వస్తువులను అందించామని యూత్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మధురెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ

కథలాపూర్: మండలంలోని సిరికొండ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్, పరీక్ష ప్యాడ్‌లను కోరుట్లకు చెందిన ప్రముఖ వ్యాపారి రేగుంట రాజేంద్రప్రసాద్ శుక్రవారం అందించారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పదో తరగతి చదువుతున్న 14 మంది విద్యార్థులకు చైర్స్, ప్యాడులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లోకిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవికుమార్, శాస్త్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులను ఆదుకోవాలని వినతి

మెట్‌పల్లి: బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు రూ.7వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి లత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్: సీజనల్ వ్యాదులు, విషజ్వరాలు ప్రభలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని అన్నారు. మండలంలోని రాఘవపేట, ముత్యంపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో గ్రామస్తులకు ఆమె వైద్యపరీక్షలు నిర్వహించారు. హెల్త్ క్యాంప్‌లో 29మంది జ్వర పీడితుల నుంచి రక్తనమునాలు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో రా మ్మోహన్, ఎంఎల్‌హెచ్‌పీలు, ల్యాబ్ టెక్నిషన్ ఉమాదేవి, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ

కథలాపూర్: మండలంలోని సిరికొండ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్, పరీక్ష ప్యాడ్‌లను కోరుట్లకు చెందిన ప్రముఖ వ్యాపారి రేగుంట రాజేంద్రప్రసాద్ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లోకిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవికుమార్, శాస్త్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

కథలాపూర్:మండలంలోని దుంపేటలో శివసేన యూత్ సభ్యులు ఆరు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధురెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు



కోరుట్ల: అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింరావు అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ ఏళ్ల తరబడి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా నిరుపేదలను మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి

గొల్లపల్లి: జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్లు మండల విద్యాధికారులు, డెప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ పోస్టులను ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని, కేజీబీవీ పాఠశాలల్లో పనిచేసే వారికి పేస్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జొన్నల పూర్ణచందర్, కందుకూరి గంగారెడ్డి, మండల అధ్యక్షుడు రవికుమార్, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ శివారులోని చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద గంటల పద్మను కులం పేరుతో దూషించిన కృష్ణపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. విద్యానగర్ ప్రాంతానికి చెందిన పద్మ జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళ సెక్యురిటీగార్డుగా పనిచేస్తోంది. అదే ఆస్పత్రిలో పనిచేసే స్వీపర్ మద్దినేని భాగ్య మనుమడి పుట్టినరోజు వేడుకలు తిమ్మాపూర్ శివారులోని చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించారు. పద్మ ఆస్పత్రి సిబ్బందితో కలిసి ఆలయానికి వెళ్లి అక్కడే భోజనం చేస్తుండగా కృష్ణ అనే వ్యక్తి తాను న్యూస్ రిపోర్టర్‌ను అని బెదిరింపులకు పాల్పడటంతో పాటు, కులం పేరుతో దూషించాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చింతకుంట చెరువులో పడి వ్యక్తి మృతి

జగిత్యాలక్రైం: పట్టణంలోని చింతకుంట చెరువులో పడి సంపంగి శ్రీను (24) అనే వ్యక్తి మృతిచెందాడు. ఆదిలాబాద్ జిల్లా ఊట్నూరులోని శాంతినగర్‌కు చెందిన సంపంగి శ్రీను జగిత్యాల పట్టణంలో కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం సాయంత్రం చింతకుంట చెరువులో బట్టలు ఉతికేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతిచెందాడు. మృతుని తండ్రి సంపంగి రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మన్మథరావు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పాముల బెడద

కథలాపూర్: మండలంలోని ఊట్‌పెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాముల బెడద తీవ్రంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాల ఆవరణలో పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేయడంతో అందులో ఏపుగా పెరిగిన చెట్లు, పొదలు ఉండటంతో పాములకు వస్తునాయని, ఇటీవలే పాఠశాల వరండాలో నాగు పాము, కొండ చిలువ గ్రామస్తులకు కనిపించిందన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న పల్లె ప్రకృతివనంను వేరే చోట ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- లీడ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ రాంకుమార్

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంకుమార్ అన్నారు. మండలంలోని వాల్గొండలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంకుల్లో అమలు చేస్తున్న బీమా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రూ.399, రూ,299 బీమా పాలసీలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అనంతరం గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు నిగ రాజేశ్, మ్యాదరి రాకేష్, మాజీ సర్పంచ్ ఎండీ.జమాల్, నాయకులు సిద్ధ బాలరాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మేడిపల్లి: భీమారం మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జక్కుల సంతోష్, పొన్నం రిశ్వంత్, పిట్టల నవదీప్, చెల్ల నగేష్ అద్దానవేణి రజిత, చెల్ల శ్రీవాణి అను విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆష్ఫాక్ హుస్సేన్ తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకు సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారని పీఈటీ ప్రశాంత్ తెలిపారు.

మల్యాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ –17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో సుదర్శన్, కౌశిక్, రహీం, రోహిత్, విఘ్నేశ్, హుస్సేన్, సోహైల్, అభినయ్, వెంకటాచారి, వెంకటేశ్, అఖిల్, అండర్ –14 విభాగంలో ఖోఖో,వాలీబాల్ పోటీల్లో శివకుమార్, అశ్వజిత్, రిషివర్మ, హరీశ్, ప్రమోద్, హర్షవర్ధన్, దీక్షిత్,ఆశిష్,రాజేందర్, హర్షిత్‌లను ఎంపిక కాగా, హెచ్‌ఎం అనుమప, పీడీ విశ్వప్రసాద్, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ అర్షనపల్లి రజిత తదితరులు అభినందించారు.

జిల్లాస్థాయి పోటీలకు పొలాస విద్యార్థులు

జగిత్యాలరూరల్: మండలంలోని పొలాస జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు ఇటీవల జరిగిన మండల స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో ఎంపికై నట్లు పీఈటీ అజయ్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం రాజమౌళి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

గొల్లపల్లి: మండలంలోని చిల్వాకోడూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 45 మంది విద్యార్థులు ఈనెల 24 నుంచి జరిగే జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీబాయి, పీడీ భాస్కర్, ఉపాధ్యాయులు, అభినందించారు.

విద్యార్థులకు సన్మానం

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను శనివారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయి క్రీడలకు 43 మంది విద్యార్థులు కోనాపూర్ పాఠశాల నుంచి ఎంపిక కాగా, వీరందరినీ ఉపాధ్యాయులు సన్మానించి, మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకరయ్య, పీడీ సిరికొండ వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి:మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్లో గంటల ప్రాతిపదికన బోధించుటకు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ కెమిస్ట్రీ పోస్టుకు ఎమ్మెస్సీ లేదా కెమిస్ట్రీ బీఎడ్, పీజీటీ ఆంగ్లం పోస్టుకు ఎంఏ ఇంగ్లిష్ లేదా బీఎడ్ చదివిన అభ్యర్థులని అర్హులని ఆయన పేర్కొన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 23,24 తేదీల్లో మోడల్ స్కూల్లో నిర్వహించే డెమోకు హాజరు కావాలని పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల మోడల్‌స్కూల్‌లో వివిధ సబ్జెక్టులలో బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఇంటర్‌మీడియట్ లో ఇంగ్లిష్ ,మేథమెటిక్స్, జువాలజీ, సివిక్స్, కామర్స్, హైస్కూల్ హిందీ, మేథమెటిక్స్, సైన్స్, సోషల్‌స్టడీస్‌లో ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంటర్‌కు బోధించేందుకు పీజీ, బీఈడీ, హైస్కూల్‌కు బోధించేందుకు బీఈడీ లేదా టీఈటీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకుని, ఈ నెల 25న డెమోకు హాజరుకావాలని పేర్కొన్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాల మోడల్‌స్కూల్‌లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కొల్లూరి సంతోష్ శుక్రవారం తెలిపారు. టీజీటీ ఇంగ్లిష్ 1, పీజీటీ ఇంగ్లిష్ 1, పీజీటీ బోటని 1, పీజీటీ కామర్స్ 1, పీజీటీ ఫిజిక్స్ 1, పీజీటీ కెమిస్ట్రీ 1 ఖాళీ ఉన్నాయని, టీజీటీకి డిగ్రీ, బీఈడీ, టెట్, పీజీటీకి పోస్ట్‌గ్రాడ్యుయేట్‌తో పాటు బీఈడీ అర్హత ఉండాలన్నారు. ఈనెల 24లోపు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, 25న ఉదయం 10 గంటలకు డెమో ఉంటుందని, పూర్తి వివరాల కోసం 9618774635 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఖాళీల భర్తీకి ఆహ్వానం

వెల్గటూర్ : మండలంలోని కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యాయుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ తెలుగు, కెమిస్ట్రీ, జువాలజీ, గణితం 2, టీజీటీ ఇంగ్లీష్, గణితం మొత్తం 7 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ, బీఈడీ, టెట్ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని, సోమవారం డెమో ఉంటుందని, వివరాలకు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్‌ను 9505054697 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ సబ్‌స్టేషన్,పొరండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సుందర్ తెలిపారు.

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ తెలిపారు.

మల్యాల:మండలంలోని తాటిపల్లి సబ్‌స్టేషన్, రాంపూర్ సబ్‌స్టేషన్, పోతారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ దయానంద్, శ్రీనివాస్ తెలిపారు.

నేడు హుండీ లెక్కింపు

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రం బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి హుండీ లెక్కింపు శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ అధ్యక్షుడు సామ్రాట్ తెలిపారు. ఆలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు.